JESUS REDEEMS MINISTRIES

# యవ్వనస్థుల ప్రపంచం

జూలై 2025




యేసయ్య యొక్క ప్రేమను
పంచవలసిన నీవు, ఎన్నటికి

# దాగియుండకు !

# ప్రధానద్వారము







## నాకు ప్రియమైన యవ్వనస్థుల్లారా!

### యేసు క్రీస్తు మధురమైన నామములో నా యొక్క ప్రియమైన శుభములు!

జూన్ మరియు జూలై నెలలంటేనే ఒక సంచలనం. ఎందుకనగా యవ్వనస్థులు క్రొత్త విద్యాసంవత్సర ప్రారంభములో, నూతనోత్సాహంతో, ఇష్టముతో మీ యొక్క విద్యను ప్రారంభించియుండెదరు. దేవుడు మీ అందరిని ఆయన యొక్క పరలోక జ్ఞానముచేత నింపేవారిగా. ఇంకా పాఠశాల చదువును ముగించి, పలు కలలతో కళాశాల విద్యకు పాదలు మోపే సమస్త యవ్వనస్థులకు ఒక విషయమును మనస్సులో ఉంచాలి. మీ యొక్క సమస్త ఉద్దేశము చదువు మీద శ్రద్ధవహించవలెను. పలు సందర్భాలలో పాఠశాల మిక్కిలి శ్రద్ధతో చదివి సాధించిన విద్యార్థులు, తమ పాఠశాల చదువులో శ్రద్ధ వహించవలెను, తర్రువడి తప్పుడైన దిక్కుకు వెళ్లుటను వెళ్లేవారిని గమనించియున్నాను. పాఠశాలలో ఉండేటప్పుడే, తమ చదువులోను, పద్ధతిలోను, క్రమశిక్షణలోను తప్పుడైన దిక్కుకు వెళ్ళుటను చూసియున్నాను. పాఠశాలలో ఉండేటప్పుడే, తమ విద్యలోను, క్రమశిక్షణలోను వర్ధిల్లిన యవ్వనస్థులు, కళాశాలకు వెళ్ళిన తరువాత దేవునితోను బల సంబంధమును బలపరచుకొని, తమ యొక్క తలాంతులను దేవునికొరకు వినియోగించి, కళాశాల చదువుకు తరువాత ప్రత్యేకంగా ప్రకాశించే మాణిక్యంగా మారియున్నారు.

మీరు ఎక్కడున్నను సరే, దేవునికొరకు ప్రకాశించవలెను. దేవుని యొక్క వెలుతురును మీ పాఠశాల, కళాశాలలో వ్యాపింపజేయవలసినవారు మీరే. కొండమీద గల దీపము దాగియుండకుండా ప్రకాశించవలెను. ఇంకా దేవుని యొక్క ఎదురుచూపు ఏమనగా దేవుడు మీకు అనుగ్రహించి యున్న తలాంతులను వినియోగించవలెను. తలాంతులను ఎరుకొనాలి. అనేక యవ్వనస్థులు కళాశాలకు వెళ్ళేవరకు ఎటువంటి ఆత్మీయ అనుభవము లేకుండా ఉండెదరు. అయినను కళాశాలకు వెళ్ళిన తరువాత, దేవుని బాగ ఎరిగి, ఆత్మీయ అనుభవములను, అభిషేకములో ఎదిగి దేవుని కొరకు ధృఢముగా లేచి పనిచేయుటను చూసియున్నాము.

నాకు ప్రియమైన యవ్వనస్థుడా, నీవు ఒక ఉజ్జీవ వీరుడివి, నీ పాఠశాల, కళాశాలలో దేవునిని ఎరుగని యవ్వనస్థులకు సువార్త వెలుగును వెలిగించిన దేవుడు నిన్ను వినియోగించుటకు కోరుచున్నారు. నీకు నీకు వరములను తలాంతులను ఇచ్చి, అనేకులను నీతిలోనికి నడిపించుటకు ఎన్నుకొనుచున్నారు. లేచి పని చెయ్యి, దాగియుండకు, సువార్త వెలుగును దాచి యుంచని, ప్రహరి మీద గల వెలుగుగా ప్రకాశించు. దేవుడు నిన్ను బలపరచి వినియోగించును.

**గిద్యోనువలె బూరలను ఊది, కుండలను పగులగొట్టి, దివిటీలను ఎత్తుకొని,**
**దేవుని యొక్క ఖడ్గము, గిద్యోను యొక్క ఖడ్గము**
అని ప్రకటించే ఒక బృందము, నీ తరువాత కూడ లేచును. వారి ద్వారా ఉజ్జీవమును
దేవుడు అనుగ్రహించుటకు సిద్ధముగా ఉన్నారు.
**లేచు! బలపడు! వెలుగెత్తు!**

క్రీస్తు పరిచర్యలో
మోహన్ సి.లాజరస్

# లక్ష్యమును వెళ్ళిన ప్రయాణం!!


**యవ్వన సాధకులకు నా యొక్క ప్రియమైన శుభాకాంక్షలు!**

**ఈ ప్రపంచములో మనుష్యులుగా జన్మించిన ప్రతియొక్కరికి జీవితములో ఒక ఉద్దేశము ఉంటుంది. కొందరు వ్యక్తులు మాత్రమే, ఆ ఉద్దేశమును తెలుసుకొని సాధకులుగా మారెదరు. పలువురు తమ జీవితము యొక్క ఉద్దేశమును తెలియకుండా, ఇంకా పరిస్థితినే తప్పుపడుతూ ఉండెదరు. తన యొక్క జీవితము యొక్క ఉద్దేశమును తెలుసుకొని, తన యొక్క మానసిక దృఢత్వము చేత సాధించిన సాధనను ఇతరుల ముందు ఉదాహరణముగా చూపించిన సాధకుని యొక్క జీవితము మీ ముందుకు...**

జాన్ ఫాఫీ (John Foppy) అమెరికాలో జన్మించిన వ్యక్తి, పుట్టుకతోనే ఇతను రెండు చేతులు లేకుండా శరీరములో కొన్ని మార్పులతో జన్మించారు. ఇందువలన ఇతనిని పరిశోధించిన వైద్యులు ఇతను సాధారణ మనుష్యుల వలె ఉండుటకు సాధ్యపడదు అని చెప్పేశారు. కాని జాన్ యొక్క తల్లిదండ్రులు మిక్కిలి అత్మవిశ్వాసముతో అతనిని పెంచారు. తమ యొక్క ఇతర పిల్లలవలె ఇతనిని కూడా ప్రేమించారు.

జాన్ తన యొక్క 10వ వయస్సులోగా తన యొక్క కాళ్లను ఉపయోగించి తన యొక్క దైనందిన చర్యలను చేయుచుండెను. తన యొక్క 16వ వయస్సులో hitiకు వెళ్ళినప్పుడు, అతనిని ఒక చిన్నవాడు కౌగలించుకున్నాడు. కాని జాన్ చేతులు లేనందువలన ఆ ప్రేమకు బదులు ఇవ్వలేకపోయాడు. ఇందువలన తన యొక్క జీవిత ఉద్దేశమును గ్రహించి దానిని ఇతరులకు ముందు ఉదాహరణముగా చూపించదలచారు.

తరువాత ఆయన సంప్రదింపు మరియు సామాజిక పని విభాగములో పట్టభద్రుడయ్యాడు (B.Sc (Communication),




MSW Master of Social work), దానితో పాటు ప్రసిద్ధిగాంచిన వక్త Zig Ziglaruవద్ద శిక్షణ పొందుకొని ప్రపంచమంతటా 15 దేశములలో Motivational Speech ఇచ్చియున్నారు. ఆయన వ్రాసిన “What’s your Excuse?” అనే పుస్తకం 6 భాషలలో ప్రచురితమైయున్నది. ప్రస్తుతం ఆయన Society of St. Vincent de Paul అనే సంస్థలో దర్శకునిగా పనిచేసి, పలువురికి సహాయము చేయుచున్నారు. తన యొక్క కాళ్లను ఉపయోగించి వ్రాయుట, వండుట, కారు నడుపుట వంటి పలు పనులను తనకుతానుగా చేయుచున్నారు.

తన వద్ద చేతులు లేదు అని ఎప్పుడూ తలంచకుండా, తనను చూచే అందరికి ఆత్మవిశ్వాసమును కలిగించుచున్నారు. ఆయన వెళ్ళే స్థలమంతా తనను గురించి చింతించుటకు కాదు; తన వద్ద గల ఆత్మవిశ్వాసమును ప్రదర్శించుటకే వెళ్ళుచున్నారు. నేడు అతిపెద్ద వక్తగా ఉన్నారు.

**దీనిని చదువుచున్న స్నేహితుల్లారా! మొదటగా మన యొక్క జీవితము యొక్క ఉద్దేశమును ఎరిగినట్లయితే, ఎన్నటికి పరిస్థితిని చూసి కుంటిసాకులు చెప్పము. దానిని ఎదిరించి పోరాడి విజయమొందెదము!!**

# ఉజ్జీవములో యవ్వనస్థులు






**దేవుడు చెప్పిన అంత్యకాల సూచనలు నేడు మన చుట్టూ నెరవేరుచున్నది. యెరూషలేములో ఒక ఉజ్జీవము కలిగి అక్కడే మొట్టమొదటిసారిగా సంఘము స్థాపించబడినది, అక్కడినుంచే ప్రపంచమంతటా వ్యాపించినట్లుగా అపొస్తలులు 2వ అధ్యాయములో చదువుచున్నాము. ఉజ్జీవమును మోసుకొని వెళ్ళుటకు ఆ జ్వాలను వ్యాపింపజేయుటకు అపొస్తలులు, శిష్యులు అని వలువురిని ప్రభువు వినియోగించుచున్నారు. అందులో యవ్వనస్థులు ప్రత్యేకంగా యవ్వనస్థులు వినియోగించబడుచున్నారు. మనము ఉజ్జీవ కాలములో వచ్చియున్నాము. యేసయ్య యొక్క రాకడ మిక్కిలి సమీపముగా ఉన్నది. ఇందులో ఉజ్జీవమునకు యవ్వనస్థులైన మిమ్మల్ని దేవుడు ఎదురుచూచుచున్నారు.**

తనను బాధించడానికే క్రైస్తవులను నాశనం చేయడానికి వెళ్తున్న సౌలును దేవుడు ఎదుర్కొన్నాడు.

“అతడు దమస్కుకు సమీపించబోతున్నప్పుడు, అకస్మాత్తుగా ఆకాశం నుండి వచ్చిన ఒక వెలుగు అతన్ని చుట్టూ ప్రకాశించింది. అతడు నేల మీద పడిపోయాడు. అప్పుడు ఒక శబ్దం అతనితో మాట్లాడింది: ‘సౌలూ, సౌలూ, నీవెందుకు నన్ను బాధిస్తున్నావు?’ అని అతడు విన్నాడు... (అపోస్తలుల కార్యములు 9:3-6)” సౌలు లోపల సువార్తను వ్యతిరేకించే ఒక తీవ్రమైన దురాత్మ ఉంది. యేసు శిష్యులను వ్యతిరేకించే ఒక గాఢమైన అభిమానం అతనిలో ఉంది. ఈ సౌలు అనే యువకుణ్నే ప్రభువు తన ఉద్దేశ్యానికి అనుగుణంగా ఎంచుకుని, ఆయన సేవ కొరకు ఉపయోగించారు. ఈయన ద్వారా ఆ ఉత్థాన సందేశం (యేసు లేచిన వార్త) ప్రపంచంలోని ఎన్నో దేశాల్లోకి వ్యాపించినదాన్ని మనం చూస్తాము.

**పౌలును దేవుడే వినియోగించారు? పౌలు ద్వారా పెద్ద ఉజ్జీవము కలుగుటకు కారణం ఏమి?**



## దర్శనమును పొందుకొనిన యవ్వనస్థుడు

ప్రభువు దమస్కునకు వెళ్ళే మార్గములో దర్శనమయి, అతనితో మాట్లాడినప్పుడు, ప్రకాశమైన వెలుగులో పౌలు యేసయ్యను దర్శించారు. అతను ప్రభువు చిత్తానికి తనను తాను అంకితం చేసుకున్నాడు. “నీవు చెయ్యవలసిన విషయమును నీకు చూపిస్తాను” (అపో. 9:6) అని ప్రభువు చెప్పుచున్నాడు. సంఘమును పాడు చెయ్యవలెను మరియు నశింపజేయవలెను అనే ఉద్దేశములో పరుగెత్తుచున్న పౌలు, యేసయ్యను దర్శించినవెంటనే, “నేను ఏమి చెయ్యుటకు మీరు ఇష్టపడుచున్నారు! అని అడిగి, ఆ దర్శనమునకు తనను అప్పగించుకున్నారు. దానికి తరువాత యేసు చాలా సార్లు ఆయనకు దర్శనమయ్యె. పరిచర్యను గురించిన దర్శనమును అనుగ్రహించారు (అపో.16 అధ్యాయము. కొరింథీ పట్టణములో వ్యతిరేకత కలుగుచున్నది. సొమ్మసిల్లిపోయిన సమయములో దర్శనమయ్యె ‘పౌలు, బయపడకుండా ధైర్యముగా మాట్లాడు’ (అపో.18:9) అని ప్రభువు బలపరచుచున్నారు. యెరూషలేము దేవాలయములో ప్రార్థించుచున్నప్పుడు, జ్ఞానదృష్టి పొందుకొనిన ఆయన యేసయ్యను దర్శించారు అని లేఖనము చెప్పుచున్నది. (అపో. 22:17). అక్కడ ఒక దర్శనమును పొందుకొనినదానిని చూచుచున్నాము. పౌలు దేవుని యొక్క ప్రణాళికను గురించిన దర్శనము పొందుకొనిన తరువాత. అక్కడున్న



యవ్వనస్థులను ఉజ్జీవములో ప్రభువు వినియోగించుచున్నారు.

## ప్రార్థించే యవ్వనస్థుడు

అతను మూడురోజులు అందునిగాను తినకుండా త్రాగకుండ ఉండెను (అపో.9:9). క్రీస్తుయొక్క సంఘమును మిక్కిలి పాడుచేసి, అనేకులను హత్యా చేసినందువలన అతని యొక్క దుఃఖమునకు అంతులేదు. అందువలన అతను తినకుండా, త్రాగకుండా వేదనతో ఉండెను. అదే దమస్కు పట్టణములో అననీయ ఒక శిష్యుడు ఉండెను. ప్రభువు అతనికి దర్శనములో, 'సౌలు అనే వ్యక్తి ఇప్పుడు ప్రార్థన చేయుచున్నాడు, నీ సహాయము కొరకు వేచియున్నాడు అనెను. అననీయ సౌలును కలుసుకొనెను, 'నీవు వచ్చిన మార్గములో నీకు దర్శనమైన యేసయైన ప్రభువు, నీవు దృష్టిపొందుకొనుటకును పరిశుద్ధ ఆత్మచేత నింపబడుటకును నన్ను పంపారు అనెను. (అపో.9:17)., ప్రార్థించే యవ్వనస్థులనే దేవుడు ఉజ్జీవములో వినియోగించును. ఎఫెసీయులకు 6:11లో ఏ సమయములోనైన ప్రార్థించండి, పరిశుద్ధ ఆత్మలో ప్రార్థించంది అని వ్రాసియుంచబడినది. పౌలు యొక్క పరిచర్యను పరిశీలించి చూచేటప్పుడు అతను బ్రతిమలాడి ప్రార్థన చేయుచున్నాడు. నేను గర్భవేదనతో ప్రార్థన చేయుచున్నారు (గల.4:19). నేను ప్రార్థన చేయులాగున మీరు ప్రార్థనలో పోరాడండి (రోమా 15:32) అని ఆజ్ఞనిచ్చుచున్నాడు. వీటి ద్వారానే దేవుడు ఉజ్జీవమును వ్యాపింపజేసెను.

ప్రార్థించిన జాన్ నాక్స్ అనే యవ్వనస్థుని ద్వారా స్కాట్లాండ్ దేశములో ఉజ్జీవము లేవనెత్తబడినది. మధ్యరాత్రి 12 గంటలు మొదలుకొని 3 గంటవరకు ప్రార్థన చేసిన ఈవన్ రాబర్ట్స్ ద్వారానే వేల్స్ దేశము పూర్తిగా ఉజ్జీవము తీసుకొనిరాబడినది. ప్రార్థించకుండ ఉజ్జీవమును చూచుటకు సాధ్యపడదు. దేవునికొరకు సాధించిన వారందరు ప్రార్థించేవారు. ప్రార్థించేవాని ద్వారానే ఉజ్జీవమును వ్యాపింపజేయుటకు సాధ్యపడుతుంది.



## సువార్తను ప్రకటించిన యవ్వనస్థుడు

పౌలు ఆలస్యము చెయ్యకుండా తీవ్రముగా సువార్తను ప్రకటించాడు (అపో.9:20), సువార్త ప్రకటించేవారి ద్వారా మాత్రమే ఉజ్జీవ జ్వాలను వ్యాపింపజే యుటకు సాధ్యపడుతుంది. పౌలు ప్రార్థన మాత్రము చేస్తుండలేదు, సువార్తను త్వరితగతిన ప్రకటించారు. సువార్తను ప్రకటిస్తూ కూడ గర్వపడుటకు నాలో స్థలములేదు. సువార్తను ప్రకటించకుండా ఉండినట్లయితే నాకు అయ్యో (1 కొరింథీ. 9:16) అని ఎలుగెత్తిచెప్పారు. యవ్వన కుమారుడా(రై) యేసయ్య సువార్తను ప్రకటించుటకు నీకు అవకాశము ఉండేటప్పుడే నీవు సువార్తను ప్రకటించనట్లయితే నీకు శాపం వచ్చును అని పౌలు చెప్పుచున్నారు.



## ప్రాణత్యాగమునకు సిద్ధముగా ఉండిన యవ్వనస్థుడు?

"నేను వెళ్ళు చోటెళ్ళ నాకు బంధకములు ఉపద్రవములు ఉంచబడియున్నది అనే దానిని నేను ఎరిగియున్నాను." యెరూషలేముకు వెళ్ళినట్లయితే ప్రాణమునకు హాని అని ఎరిగియుండి కూడా, దేనిని గురించి చింతించకుండ, బయపడకుండ యేసయ్య కొరకు నిందించబడుటకు మాత్రమే కాకుండా, ఆయన కొరకు ప్రాణమును ఇచ్చుటకు నేను సిద్ధముగా ఉన్నాను (అపో.20:22-34) అని పౌలు చెప్పుచున్నారు. ఆయన ఎందుకొరకు నన్ను ఎందుకు పట్టుకున్నారు ఆ పరిచర్యను చేసి ముగించుటకు నేను ఇష్టపడుచున్నాను. శ్రమలను చూచి ఆయన వెనుతిరగలేదు. నిందలను చూచి ఆయన వెనుతిరగలేదు. బయపెట్టేవారిని చూచి ఆయన వెనుతిరగలేదు. అందువల్లనే ఆయన ద్వారా దేవుడు ఉజ్జీవమును వ్యాపింపజేసెను.

**నాకు ప్రియమైన యవ్వనస్థులారా! దేవుని కొరకు పట్టుదలతో ఉజ్జీవమును వ్యాపింపజేసే యవ్వనస్థులు కావలెను, యవ్వనస్థురాండ్ర కావలెను. అటువంటి యవ్వనస్థులనే దేవుడు వెదకుచున్నాడు. పౌలు వలె యవ్వనస్థులు దేవునికి కావలెను. చచ్చుటకు వెళ్ళే యవ్వనస్థులు కాదు, జీవమునిచ్చిన దేవునికొరకు దేనినైన చేయుటకు సిద్ధమ, నా కొరకు సిలువలో రక్తము చిందించిన ప్రభువు కొరకు దేనినైన చేయుటకు సిద్ధము అని చెప్పదగిన యవ్వనస్థులు యేసయ్యకు అవసరం. పౌలు వలె లేచుటకు నీవు సిద్ధమా?**

# నేను Doctorనా లేదా Designerనా




నేను +2 పరీక్షలో 500కన్నా ఎక్కువ మార్కులను సాధిస్తాను అని తల్లిదండ్రులు ఎదురుచూచారు. కాని నేను 410 మార్కులు మాత్రమే సాధించి ఉత్తీర్ణురాలినయ్యాను. నన్ను పెద్ద ఒక వైద్యురాలిగా చెయ్యవలెనన్నదే నా తల్లిదండ్రుల కోరిక.

కాని నా కోరిక అంతా Designing, క్రీడ మరియు Extracurricular Activities మీద మాత్రమే ఉన్నది. డాక్టరు చదువుటకు చాలా hard work చేసి చదవవలెను. ఆరు సంవత్సరములు వేరే ఎటువంటి entertainmentలు ఉండదు. పూర్తి మొత్తంలో చదవవలెను. కాని Visual Communication తీసుకొన్నట్లయితే డిజైనింగ్ వంటి వాటిని చదవవచ్చును. ఇంకా నా యొక్క తెలివితేటలను ప్రదర్శించవచ్చును. కాని నేను తల్లిదండ్రులు నన్ను బలవంతము చేయుచున్నారు, ఏమి చేసేది? సహాయము చెయ్యండి. - ఉమా, ఊటీ.

ప్రియమైన సహోదరు ఉమా, మీ యొక్క కళాశాల చదువు కొరకు తల్లిదండ్రులతో పోరాడుట తెలియుచున్నది. మిమ్మల్ని ఎలాగైన డాక్టరుగా చెయ్యవలెనన్నదే తల్లిదండ్రుల యొక్క కోరిక. కాని మీరు Medical field కి వెళ్ళకుండా Visual Communication చదివి డిజైనింగ్ fieldలో మీ యొక్క తెలివితేటలను ప్రదర్శించవచ్చు అని ఆలోచించుట అర్థమగుచున్నది.

ఏ Profession తీసుకొన్నను అందులో కఠోరముగా శ్రమించవలెను. అనగా శ్రద్ధవహించి చదవవలెను. అప్పుడే ఏ రంగంలోనైన సాధించుటకు సాధ్యపడుతుంది. ఏదైన ఒక course చదివినట్లయితే చాలును, ఎక్కువ శ్రద్ధ వహించకుండా నామమాత్రంగా చదివినట్లయితే చాలును అనే తలంపు తప్పుడైనది. Visual communication course అనేది చదివినను, అందులో పూర్తి శ్రద్ధ వహించవలెను. అప్పుడే ఆ రంగంలో సాధించుటకు సాధ్యమవుతుంది. డిజైనింగ్ రంగంలో సాధించినవారందరు కఠోరముగా శ్రమించినవారే, రాత్రి పగలు చూడకుండా పూర్తి శ్వాసగా ఆ రంగంలో చదివినవారు. కాబట్టి డాక్టర్ చదువు అంటే hard work చేయవలెను, ఇతర ఏ fieldలోను సాధించుటకు hard work, శ్రద్ధ, పట్టువదలని ప్రయత్నం అవసరం లేదని ఆలోచించుట చాలా పెద్ద తప్పు. ఏ రంగమైనను శ్రద్ధ వహించి చదువుట, పట్టువదలని ప్రయత్నంతో శ్రమించుట చాలా ముఖ్యం. ఉమా మీరు mind set మొదటగా మారవలెను.

ఇంకా ఏమి రంగంలో, ఏమి చదువుట అని స్పష్టత చాలా అవసరం. Visual Communication ఒక Base అందులోనుంచి ఏ branch specialize చెయ్యబోవుచున్నారు అని ఆలోచించవలెను.

**i) Graphic Design**
**ii) U 1/ U x Design**
**iii) Animation & Motion graphics**
**iv) Illustration**

ఇలా పలు Branches కలదు. ఇందులో మీ ఇష్టం ఏమి అనేదానిని ఎన్నుకొనుట మంచిది.

ఇంకా మీలో తల్లిదండ్రులవద్ద, మీరు కోరికను చెప్పేటప్పుడు, చదువులో మీ యొక్క Strength మరియు weakness ఏమి అనే విషయాన్ని ఓపికగా తీసుకొని వెళ్ళవచ్చును ఇంకా Designing studiesలో ఏమి scope






ఉన్నది అనేదానిని Detail study, చేసిన తరువాత, ఆయన వద్ద స్పష్టంగా చెప్పండి.

అందరు తల్లిదండ్రుల వలే మీ తల్లిదండ్రులు కూడా తమ కుమార్తె యొక్క భవిష్యత్తు చక్కగా ఉండవలెను అని కోరుటవలన doctor profession choose ఎన్నుకొనుచున్నారు. ఇంకా ఇప్పుడు గల Trendలో scope గల ఒక profession Desigining అనేది వారికి తెలియనందువలన, ఒక బయం, ఎక్కడ మీ జీవితములో మీరు తప్పుడైన విద్యను choose ఎంచుకొని కష్టపడకూడదు అనేది వారి యొక్క ఆందోళన. So మీ తల్లిదండ్రులయొక్క feelingsను అర్థం చేసుకోండి.



## మీరు చెయ్యవలసిన కొన్ని Homework...

- మీరు చదవబోయే Visual Communication Studies గురించి బాగా study చెయ్యండి.
- ఇంకా మీ యొక్క designing professionలో Graphic Designingయొక్క scopes ఏమి అనేదానిని Research చేసి దానియొక్క Advantage, wide range of Job opportunity వంటివాటిని బాగా తెలుసుకొనండి.
- మీ తల్లిదండ్రుల వద్ద మీ యొక్క కోరిక, ఇంకా designing courseయొక్క ఉపయోగాలు, లాభాలవంటివాటిని వారు అర్థం చేసుకునే విధంగా తీసుకొని వెళ్ళండి.
- అదే సమయమునందు డాక్టర్ చదువులో యొక్క మీ యొక్క వైఫల్యతను చెప్పండి. +2 చదువులో మీకు ఏర్పడిన తిరోగమనము మరియు మార్కు తగ్గినదానికి కారణం వంటివాటిని మీరు చెప్పేటప్పుడు, వారి ద్వారా అర్థం చేసుకొనుటకు సాధ్యమవుతుంది.
- కాని ఈ Visual communication courseను ప్రారంభంనుంచి శ్రద్ధవహించి చదువుకొనుటకు కొనసాగించండి. క్రీడమీద శ్రద్ధతో ఉండినట్లయితే, entertainmentకొరకు focus లేకుండా చదివినట్లయితే సాధించలేరు. సొమ్మసిల్లిపోయి పూర్తిగా ఓటమిపాలై కూర్చొని ఏడ్వవలెను.

## మీరు చెయ్యకూడని కొన్ని విషయములు

- ఒకవేళ ఇన్ని విషయాలు చెప్పివివరించి కూడ, మీ తల్లిదండ్రులు వినలేదంటే మనస్సు తొట్రుపడనివ్వకండి.
- అనేక సందర్భాలలో కొందరు విద్యార్థులు తమకు నచ్చిన చదువు దొరకలేదు అంటే తప్పుడైన నిర్ణయములను తీసుకొంటారు. మీరు ఎట్టిపరిస్థితుల్లోను అటువంటి పని చెయ్యకండి.
- మీ తల్లిదండ్రులు అర్థం చేసుకునేంతవరకు ఓపికగా ఉండండి.
- ఉమా పలు సందర్భాలలో కన్నవారు, మీ యొక్క పరిస్థితి అర్థం చేసుకొని మారుటకు అవకాశము కలదు. నమ్మకముతో ప్రయత్నించండి.
- మీ యొక్క కలల చదువైన designing చదువు ఖచ్చితంగా నెరవేరును. ఇంకా మీ యొక్క ప్రతి ఒక్క ప్రయత్నములోను యేసు సహాయము చెయ్యును. మీ యొక్క బలహీనతను గురించి కలతచెందకు. బయపడవద్దు. నమ్మకముతో ముందుకు సాగండి.

*All the Best!!*

# దాగియుండకు!









దేవుడు అనుగ్రహించిన తలాంతులను బయటి ప్రపంచాన్నికి ఎత్తి చూపించుటకు తప్పిపోయినట్లయితే, మనకు రావలసిన సంపద, పదోన్నతి, ఆస్తి, కీర్తివంటివాటిని తప్పిపోవలసిన పరిస్థితి కలుగును.

ప్రపంచం మనల్ని వెదికేది మనలోని సామర్థ్యాలని చూసి ఉన్నతమైన పదవినివ్వబోవుచున్నది అని వేచియుండినట్లయితే ఏమార్పు మాత్రమే మిగులును. మీ యొక్క సామర్థ్యములను, తెలివితేటలను బయటి ప్రపంచాన్నికి ఎత్తిచూపించుటకు అవకాశములు వచ్చినట్లయితే, ఖచ్చితంగా దానిని తప్పిపోకుండా, దానిని మీ విజయముకొరకైన అభివృద్ధిగా వినియోగించుకొనండి. మీ యొక్క సామర్థ్యములను దాచియుంచకుడి, బయటి ప్రపంచాన్నికి చూపించండి.

తలాంతులు అనేది దేవుడు మనకు అనుగ్రహించే బాధ్యతలను సామర్థ్యములను గురించినది. కొందరిలో పాడే తలాంతు, ప్రార్థించే తలాంతు, సువార్త ప్రకటించే తలాంతులు అని పలు

తలాంతులు ఉండును. ప్రతియొక్కరి ఒక్కొక్క విధమైన తలాంతులను ప్రభువు అనుగ్రహించియున్నారు. దానిని ఆయన కొరకు వినియోగించవలెను అని కోరుచున్నాడు. ఐగుప్తు దేశమునకు బానిసగా కొనిపోబడిన యోసేపు, ప్రభువు ఆయనకు అనుగ్రహించిన సామర్థ్యముతో పోతిఫరు ఇంటిలోను, చెరశాలలోను హెచ్చించబడినవానిగా ఉన్నాడు. అదిమాత్రమే కాకుండా దేవుడనుగ్రహించిన జ్ఞానము చేత ఐగుప్తు దేశము మొత్తం కరువుచేత ప్రభావితము కాకుండా కాచుకొనునట్లు. “అతడు తన సేవకులను చూచి–ఇతనివలె దేవుని ఆత్మగల మనుష్యుని కనుగొనగలమా అని యనెను” (ఆది. 41:38) అనెను. యోసేపు ప్రభువు ఆయనలో ఉంచిన జ్ఞానమును దేవుని యొక్క మహిమ కొరకు వినియోగించినట్లుగా మీరు కూడ మీ తలాంతులను ఆయనకొరకు వినియోగించి ప్రభువును మహిమపరచండి.

యేసు జీవించిన రోజుల్లో ఆయన చుట్టూ ఎల్లప్పుడు పరిసయ్యులు, శిష్యులు ఉండేవారు. ఈ రెండు గుంపువారికి ఆయన తలాంతులను గురించి ఉపమానముల ద్వారా సందేశములను చెప్పారు. “అయితే ఒక తలాంతు తీసికొనినవాడు వెళ్లి, భూమి త్రవ్వి తన యజమానుని సొమ్ము దాచిపెట్టెను (మత్తయి 25:18).

అయిదు తలాంతులను రెండు తలాంతులను పొందుకొనిన వారు దానిని పెంపొందించుటకు ప్రయాసపడకుండా, పూడ్చిపెట్టారు. అతను ప్రణాళికబద్ధంగా ప్రయాసపడి జాగ్రత్తగా పనిచేసియుండినట్లయితే అతడు ఒక తలాంతును రెండంతలుగా చేసి ఉండకుండా. అతనికి మంచి అవకాశములు, పరిస్థితులు ఉన్నప్పటికి, వినియోగించుట తప్పిపోయినందువలన తలాంతులను కోల్పోయాడు. మీలో ఉండే



సామర్థ్యములను దాచియుంచకుండా, మీలో ఉండే తలాంతులు రెండంతలుగా పెరుగును అనేదాంట్లో ఎటువంటి సందేహము లేదు.

**నాకు ప్రియమైన యవ్వనస్థులారా! దేవుడు మీకు అనుగ్రహించియున్న తలాంతు ఏమిటని గుర్తించండి. వాటిని దాచియుంచకుండా వినియోగించుటకు ప్రయాసపడండి. మీరు ఇతరుల వలె పనిచేయచేయలేరు అంటే ప్రభువు మీకు అనుగ్రహించియున్న తలాంతులకు తగినవిధంగా మీరు పనిచేయుట ప్రారంభించునప్పుడు మీలో ఉండే వరములు కృపలు సామర్థ్యములు ఎదుగుటను చూచెదరు. తలాంతును గురించి అనుగ్రహించవలెను.**

**“కలిగినవానికే యియ్యబడును, వానికి సమృద్ధి కలుగును; లేనివానికి కలిగినదియు వానియొద్దనుండి తీసి వేయబడును” (మత్తయి.13:12).**

# Seeds of Revival

# ఉజ్జీవపు విత్తనములు!




**ఉజ్జీవపు వీరులారా...! గడచిన నెల జేమ్స్ కాల్లమార్క్స్ వారియొక్క మిషనరీ పరిచర్యలను మరియు ఆయన హత సాక్షిగా మరణించుటను గురించి తెలుసుకొన్నాము. ఈ నెల స్కాట్లాండు దేశములో జన్మించి, చిన్న వయ్యసులో యేసయ్య యొక్క ప్రేమను గ్రహించి, ఎటువంటి ఐరోపీయుడు కాలుమోపని నైజీరియాలో కలబారలో బరిలోదిగిన ఒక మహిళా మిషనరీని గురించి చూడబోవుచున్నాము. ఎవరు ఈమే అని ఆలోచిస్తున్నారా!**

1848వ సంవత్సరం డిసెంబరు 2వ రోజు స్కాట్లాండు దేశములో కటిక పేద కుటుంబములో జన్మించారు మేరి స్లేసర్. తన యొక్క తండ్రిగారు బాగా త్రాగుడుకు బానిసైనందువలన ఈమె తన యొక్క 11వ వయస్సులోనే కుటుంబమును ఆదుకొనవలెనని పగటి సమయములో ఒక పరిశ్రమలో ఉద్యోగము చేసి. రాత్రి ఒక పాఠశాలలో వెళ్ళి చదువుచుండెను. ఒక వృద్ధ మహిళ చెప్పిన సందేశము ద్వారా ప్రభువుని స్వంత రక్షకునిగా అంగీకరించి. ప్రభువుని ఎక్కువగా ప్రేమించి, పాఠ్యపుస్తకమును తీసుకొని వెళ్లుటతోపాటు పరిశుద్ధగ్రంథమును తీసుకొని వెళ్ళి చదివేది.

మేరియొక్క తల్లిగారు చాలా భక్తి వైరాక్యము నిండిన వ్యక్తి. తరచుగ తన పిల్లలను తీసుకొనివెళ్ళి యేసు క్రీస్తు యొక్క ప్రేమను గురించి, ఆఫ్రికాలో గల పిల్లలకు క్రీస్తు యొకక ప్రేమను గురించి తెలియదు అని తెలియజేసేవారు. ఆమె తన తల్లిగారిని చూసి "అమ్మా నేను ఆఫ్రికా చిన్నారులకు సువార్తను ప్రకటించుటకు ఒక మిషనరీగ వెళ్తాను" అని అప్పుడప్పుడు చెప్పేది. మేరి 14 సంవత్సరములు 10 గంటల సమయము పరిశ్రమలో ఉద్యోగము చేసెను. తన యొక్క విశ్రాంతి సమయములలో ప్రభువుకొరకు ఏమి చేయుటకు సాధ్యమవునో దానిని చేసెను. అప్పుడంతా ఆఫ్రికా ఖండమే ఆమె కంటి ముంది ప్రత్యక్షమవుచుండెను.



ఆఫ్రికా ఎందువలన "రెండు ఖండం" అని పిలువబడుచున్నది అనేదానిని చాలా త్వరగా తెలుసుకొనెను మేరి. అక్కడ పాపము. హింస, అశుద్ధత వంటి కీడులు నిండిన ఒక పరిస్థితిగానే ఉండినది. బానిసల వ్యాపారం విస్తారముగా జరుగుచుండెను. పురుషులు, స్త్రీలు, పిల్లలు కనికరములేకుండా ప్రభావితమయి బానిసగా అమ్మబడి, జంతువులకన్నా హీనంగా చూడబడ్డారు. కవల పిల్లలు జన్మించినట్లయితే ఆ పిల్లలలో ఒకటి సాతానుకు బిడ్డ అని, ఆ తల్లి ఒక పెద్ద పాపమును చేసినట్లుగాను పూర్వీకులు తలంచి ఇద్దరు పిల్లలను మృగములకు ఎరగా విసిరి వేసే అలవాటులో ఉండేవారు. మేరి ఆ ప్రాంతపు ప్రజలకు గుడిసెలలో జీవించి, వారి యొక్క ఆహారమైన చేప, గేగు, పండ్లను తినుచుండెను. ఆ ప్రజలకు వస్త్రములను కుట్టి. వ్రాయుటకు చదువుటకు నేర్పించే



ఉపాధ్యాయురాలిగాను. రోగములను నయంచేసే తల్లిగాను సేవ చేసెను. వారిలో కలిగే వివాదములను తీర్చి వారిని  ఆదరించి సరైన జీవితము బాటలో నడిపించినందువలన ఆమెను ఆ ప్రజలు "అమ్మ" అని పిలిచారు. ఇందువలన "అమ్మ స్లేసర్" అని పిలిచారు. ఇందువలన "అమ్మా స్లేసర్" అనే పేరు నిలిచిపోయింది.

మేరి ఆఫ్రికాలో మరింతలోపలి ప్రాంతమునకు వెళ్లవలెను అనే కోరికతో తనతో మూడు ఆఫ్రికా మగపిల్లలను ఒక చిన్న బాలికను, ఒక చిన్న బిడ్డను తీసుకొని వెళ్ళారు. చీకటైన అడవులలో మార్గములో దూరి మరింతలోపలి గ్రామమునకు వెళ్ళారు. ఆ గ్రామము ప్రజలకు మేరి వస్త్రములను ఇచ్చి, చదువుటకును కుట్టుటకును నేర్పుకొన్నారు. యేసయ్య యొక్క మధురమైన కథలను  తప్పకుండ చెప్పుచుండేవారు. మేరి పలుమార్లు అనేక మైళ్ళు నడచి వెళ్ళి లోపలి ఆఫ్రిక తెగ ప్రజలలో లేచే చిన్న సమస్యలను పరిష్కరించెదరు. ఆమె యొక్క నిజాయితీపరమైన న్యాయతీర్పులను ఆమె యొక్క ప్రజలు అంగీకరించి లోబడ్డారు. ఆమె పని చేసే ఆ ప్రాంతములో, ఇంగ్లాండు ప్రభుత్వము యొక్క పరిపాలనకు వచ్చినప్పుడు, మేరిణి ప్రభుత్వ ప్రతినిధిగా నియమించారు. "తెల్లవాల ప్రభుత్వం" అనే పేరుతో మేరి మిక్కిలి ప్రశంసించబడ్డారు.

మేరి ఆఫ్రికాలో, ఆ ప్రజల వలెనే మిక్కిలి సౌకర్యవంతమైన జీవితమును జీవించుచుండెను. కవల పిల్లలు, అనాథలు, విడుదలచేయబడిన బానిసలు అని పలువురు ఆమె చేత కాపాడబడ్డారు. బానిసల వ్యాపారం జరిగే ప్రాంతములలోను నరమాంస భక్షకులు అనే పిలువబడినవారి మధ్యలోను ఎటువంటి భయము లేకుండా క్రీస్తు యొక్క సేవలో పాల్గొన్నారు; వయసైనప్పుడు కూడా ఉత్సాహముతో సేవచేశారు. సైకిలులో, ప్రయాణం చేసి గ్రామములలో, సేవ చేసెను. కొంత సమయములలో ఆమెను కుర్చీపై కూర్చొనబెట్టి మోసుకొని వెళ్ళేవారు.  ఈ విధంగా మేరి వయస్సు మళ్ళిన సమయములో కూడా ఆఫ్రికా ప్రజలను ప్రేమించి వారికి సేవ చేసెను.

బ్రిటీషు ప్రభుత్వము మేరిని ఆఫ్రికా యొక్క ఆ ప్రాంతములను న్యాయమూర్తిని నియమించెను. బ్రిటీష్ సామ్రాజ్యములో మొదటి మహిళా న్యాయమూర్తిని నియమించబడినవారు మేరి స్లేసర్ మాత్రమే. తనకు లభించిన ఉన్నత పదవిని క్రీస్తు కొరకు అని వినియోగించారు.  ఆఫ్రికా దేశపు ప్రజలు కూడా, అక్కడ పని చేయుచుండిన బ్రిటీష్ అధికారులు క్రీస్తుని అంగీకరించవలెను అనే ఉద్దేశముతో అక్కడ న్యాయమూర్తిగా పనిచేశారు.

మేరి స్లేసర్ తన స్వంతదేశమునకు తిరిగి వెళ్ళలేదు. చివరి శ్వాసవరకు క్రీస్తు యొక్క పనిని చెయ్యుటకు ఆఫ్రికాలోనే ఉన్నారు. బలహీనత, వృద్ధాప్యం, రోగములు వంటివి ఏమి ఆమె యొక్క పరిచర్యను ఆటంకపరచలేదు. నడవలేని పరిస్థితిలో కూడ పడుకొనలేదు ఉండినట్లుగానే ప్రార్థించుచుండెను. వారి యొక్క తలంపంతా పరలోకమును గురించి మాత్రమే ఉండేది. చివరిలో 1915వ సంవత్సరం జనవరి సోమవారం 13వ తేదిన పరలోక రాజుయొక్క సన్నిధిని చేరారు.

**దీనిని చదువుచున్న యవ్వనస్థులారా! మేరీ సాధారణ మహిళ మాత్రమే: కాని క్రీస్తుని ఎరిగినతరువాత, మిక్కిలి ఆపదకరమైన, భాష తెలియని, చాలా వేరైన ఆహారపు అలవాట్లు, వన్యమృగములు, ఆపదకరమైన ప్రజలను కలిగిన ఆఫ్రిక దేశమునకు వెళ్ళి వారి మధ్యలో పరిచర్య చేసి విస్తారమైన ప్రజలను రక్షణలోనికి నడిపించారు. పలు మిషనరీలు విస్తరించియున్న ఇండియాకు వచ్చి, భాషను నేర్చుకొని పరిచర్య చేసి ప్రజలను క్రీస్తు వద్దకు నడిపించి సాక్ష్యముగా మరణించారు. మనము మన భారత దేశములో ఉండే 148 కోట్ల ప్రజలకు ఏమి త్యాగం చెయ్యబోవుచున్నాము. ఆలోచిద్దాం, పనిచేద్దాం, ఇది మౌనంగా ఉండే సమయముకాదు, ఇది విత్తే కాలం...!**

# సంచలన వార్తలు

Hi friends, అందరు ఎలా ఉన్నారు? సంచలన వార్తలు అనే ఈ శీర్షికలో మరలా మిమ్మల్ని కలుసుకొనుటలో చాలా సంతోషించుచున్నాను. ఈ శీర్షికలో మనము ప్రతినెల యేసు క్రీస్తు ఇంకా జీవించుచున్నారు అనేదానికి ఆధారముగా ఆయన తమ యొక్క పిల్లల ద్వారా జరిగిన ప్రకృతికి అతీతమైన అతిశయములను గురించి చూచుచున్నాము. ఈ నెల అలా జరిగినటువంటి అద్భుతమును గురించి చూచెదమా?

*Wait… wait… దానికి ముందుగా మన పరిశుద్ధ గ్రంథములో పేతురు, యోహాను ప్రార్థించుటకొరకు ఆలయమునకు వెళ్ళేటప్పుడు తల్లి గర్భమునుంచి అవిటివానిగా జన్మించిన ఒక మనిషివారిని చూసి బిక్షము అడిగినప్పుడు, వీళ్ళు అతనిని చూసి వెండి, బంగారములు మా వద్ద లేదు, యేసు క్రీస్తు యొక్క నామములో లేచి నడువు అని చెప్పి అతనిని లేవనెత్తారు. అతని యొక్క కాళ్ళు బలముపొంది, అతను దిగ్గుమని లేచి నడచి దేవాలయమునకు వెళ్ళి దేవునిని మహిమపరచినదానిని మనము అపోస్తలులు 3వ అధ్యాయములో చదువుచున్నాము.*



కాని ఇటువంటి అద్భుతము ఈ కాలములో జరుగునా అని ఆలోచించేటప్పుడే, ఆఫ్రికానుంచి ఒక సంచలనకరమైన వార్త మనకు లభించింది.

“వెండి బంగారము నా వద్ద లేదు యేసయ్య యొక్క నామములో లేచి నడువు అని చెప్పినవెంటనే ఆ అవిటివాడు లేచి నడిచెను ఆఫ్రికాలోను ఇటువంటి అద్భుతములు జరుగునా” అని తనలోనే ప్రశ్నతో ఉన్నారు మిషనరీ రేయనార్డ్ పొంగే.

**తన యొక్క మిషనరీ పరిచర్యలో అక్కడక్కడ ప్రార్థించినప్పుడు ఒకటిరెండు అద్భుతములు జరుగుటను చూసి ప్రభువును స్తుతించెను. కాని ఒకే సమయములో, ఒక క్షణములో అద్భుతము జరగదా అనేది ఇతనియొక్క ప్రార్థనగా, విన్నపముగా, కోరికగా ఉండినది.**



ఒక ప్రసిద్ధిగాంచిన సేవకుని ద్వారా అద్భుత స్వస్థత మహోత్సవము అని నిర్వహించారు బోంగే. మొదటి రోజు సాయంత్రం, మైదానములో గుంపులు మోహరించారు, కాని కూడిక చివరిలో ఆ ప్రసంగీకుడు స్వస్థత నిచ్చే ప్రార్థనను చెయ్యకుండానే కూడికను ముగించివేసారు. రేపు స్వస్థతకొరకు ప్రార్థిస్తారు అనే ప్రకటన జారిచేయబడినది. మరుసటి సాయంత్రము ఇంకా ప్రజలు కిక్కిరిసింది. దీనిని చుసి బోంగే సంతోషముతో ప్రసంగీకుడిని తీసుకొనివచ్చుటకు కారులో వెళ్ళారు. కాని ప్రసంగీకుడు 'పరిశుద్ధాత్ముడు నన్ను ఇంటికి వెళ్ళమనుచున్నాడు' అని చెప్పేసి బయలుదేరారు. బోంగే స్టీరింగ్ మీద చేతులుంచుకొని ఏడ్చారంట. ఇంత పెద్ద కూడికను ఏర్పాటు చేసి పరిశుద్ధాత్ముడు తనను వెళ్ళమంటున్నాడంటే, "మీరు రండి అద్భుతము జరుగును" అని ప్రార్థించారంటా. ఒక వ్యక్తిగత తెగింపు వచ్చినవెంటనే కారును తీసుకొని బయలుదేరారు బోంగే. మేడ మీద ఎక్కి ప్రార్థించుటకు వెళ్ళినవెంటనే పరిశుద్ధాత్ముని యొక్క ఆవహింపు గుర్తించారు. కూడిక చివరిలో గ్రుడ్డివారందరిని లేచి నిలబడండి అని లేపి వారి కొరకు ప్రార్థించారు. "గ్రుడ్డి కన్నులు తెరవబడునుగాక" అని ఎలుగెత్తారు. మరు క్షణంలో అయిదుమంది గ్రుడ్డివారు లేచి నిలబడి "నేను చూచుచున్నాను" అని అరిచారంట. దానిని చూసిన బోంగేకూడ, ప్రజలును వణికిపోయరు. అది మాత్రమేనా దీనిని చూసిన ఒక తల్లిగారు నడవలేని తన బిడ్డ కాళ్ళను బోంగే చేతులమీదుంచి ప్రార్థించమన్నారు., కాళ్ళు వంగిపోయియున్న ఆ బిడ్డకొరకు 'యేసయ్య నామములో కాళ్ళు స్వస్థపరచబడునుగాక' అని శబ్దముగా ప్రార్థించేకొలది ఆయన తనను ఎరుగకుండా బిడ్డను క్రిందికి జారవిడిచారు. బిడ్డను జారవిడిచామే అని వేదనతో చూసిన ఆయనకు ఒక అద్భుతము వేచియుండినది. ఇదిగో ఆ బిడ్డ యొక్క కాళ్ళు బలము పొందుకొని అది నడుచుటకు ప్రారంభించింది. దానిని చూసిన బోంగే కన్నీటితో గోడవైపు తిరిగి ప్రభువా ఆ ప్రసంగీకుని ఇంటికి పంపినందుకు ధన్యవాదాలు. నన్ను కూడ ఉపయోగించారే మీకు స్తోత్రం అని ప్రార్థించారంట !

**చూడండీ friends, ఎంత ఆశ్చర్యం...! దేవుడు తగిన సమయమందు బోంగే ద్వారా అద్భుతము చేశారు. పేతురు, యోహాను ద్వారా అద్భుతము చేశారు. మన చేతుల ద్వారా ప్రకృతికి అతీతమైన అద్భుతము జరిపిన దేవుడు శక్తివంతుడిగా ఉన్నారు, దానిని తగిన కాలమందు చేయును. అందుకొరకు మనల్ని అప్పగించుకొని దేవుని యొక్క పనికొరకు వేచియుందెదము.**





# ప్రార్థించే హస్తముతో

## జూలై 2025

1 రోడ్డుప్రమాదంలో జరిగే దుర్ఘటనలవలన ప్రతి సంవత్సరం సుమారు 13 లక్షల మంది ప్రజలు ఉన్నారు. రోడ్డు ప్రమాదాలవలన కలిగే మరణములు ఆటంకపరచబడునట్లు ప్రార్థించుదాం.

2 రోడ్డు ప్రమాదంలో 5-29 వయస్సుకు మధ్యలో గల పిల్లలు యవ్వనస్థులకు గాయములు మరియు మరణ సంఘటనలు జరుగుట ఆటంకపరచబడునట్లు ప్రార్థించుదాం.


3 దుర్ఘటనల వలన తమ తల్లిదండ్రులను, పిల్లలను కోల్పోయి యున్నవారికి ఉండే కుటుంబములకు ప్రభువు తమతో ఉండి నడిపించునట్లు ప్రార్థించుదాం.



4 మద్యం త్రాగి బండి నడుపుటవలన అనేక రోడ్డు ప్రమాదాలు కలిగి మరణములు సంభవించుచున్నవి. మధ్యపానము సేవించి వాహనము నడిపే డ్రైవర్లు లైసెన్సులు రద్దుచేయబడునట్లు ప్రార్థించుదాం.

5 రోడ్డు ప్రమాదాలలో చిక్కుకొని ప్రాణాలకు పోరాడే వ్యక్తులను కాపాడి మంచి సమరయునివలె ఇతరుల మీద కనికరముగల ప్రేమతో నిండినవారిగా ప్రతియొక్కరు మారుటకు ప్రార్థించుదాం.

6 దేశములో ఉండే బాలకార్మికులు కాపాడబడునట్లు, ఈ బానిసత్వమునకు వ్యతిరేకముగా కుటుంబముగా చట్టరీత్య చర్యలు తీసుకొనునట్లును ప్రార్థించుదాం.



7 కుటుంబ పరిస్థితులవలన, తప్పకుండ పనులు చేసి దానినుంచి బయటికిరాలేకుండ తపించే చిన్నారులు విడుదలచేయబడునట్లు ప్రార్థించుదాం.

8 చిన్నవయస్సులోనే తమ యొక్క సంతోషం, విద్య, స్వతంత్రం, కుటుంబమును కోల్పోయి తపించే పిల్లలకు ప్రభుత్వం, దాతృత్వసేవను వెనువెంటనే చేయుటకు ప్రార్థించుదాం.

9 చిన్నారులను కఠోరముగా పనికి, లైంగికమునకు బలవంతముగా, కొట్టి చిత్రహింసలు చేసే మనుష్యులు మారుమనస్సు పొంది చిన్నారులను విడిపించుటకు ప్రార్థించుదాం.

10 చిన్నారుల మీద దేవుని హస్తము దిగి, పిల్లలను ముట్టి కాపాడి నడిపించునట్లు ప్రార్థించుదాం.



11 సరిహద్దు భద్రతా పనిలో ఉండే 2.6 లక్షలమంది వీరులు రక్షించబడునట్లు, దేవుడు వారికి మంచి భద్రతను అనుగ్రహించునట్లు ప్రార్థించుదాం.

12 సైనికులకు మంచి జ్ఞానము, స్పష్టమైన దృష్టి కలుగునట్లు ప్రార్థించుదాం.

13 యుద్ధ ప్రకంపనలు పూర్తిగా ఆపివేయబడునట్లును, దేశములో ఐక్యత ఏకమనస్సు కలుగునట్లు ప్రార్థించుదాం.



**14** ఇండియా సైన్యము బలమొందినదానిగా ఉండునట్లు, వీరులు బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వహించునట్లు ప్రార్థించుదాం.

**15** తమ విధి నిర్వహణలో నిజాయితీతోను, నీతితోను నడుచుకొనునట్లును ప్రభువును గురించిన భయం కలుగునట్లును ప్రార్థించుదాం.

**16** ఇండియాలో గల 5 లక్షల సంఘములు ఎదుగునట్లును, సమస్త సంఘముల మీద ఉజ్జీవము జ్వాల కుమ్మరించబడునట్లు ప్రార్థించుదాం.

**17** ఇండియా దేశములో గల్గ సంఘములు ఉజ్జీవమునకు సిద్ధపరచబడునట్లు ప్రార్థించుదాం.

**18** సమస్త సంఘములకు ప్రజలను రక్షించబడునట్లు సంఘములుగా మారుటకును, యవ్వనస్థులు పరిచర్య చేయువారిగా మారుటకు ప్రార్థించుదాం.

**19** దేవుని రాజ్యమును నిర్మించే పనిలో పరిశుద్ధ సంఘములు, కాపరులు అందరు ఒకరితోఒకరు పనిచేయుటకు ప్రార్థించుదాం



**20** తప్పుడు ఉపదేశములు సంఘములు వచ్చి విశ్వాసులు ఏమార్పుకు గురికాకుండునట్లు దేవుని పరిపాలన సంఘములలో కలుగునట్లు ప్రార్థించుదాం.

**21** ఇండియా దేశము పారిశ్రామిక రంగంలో ఎదుగునట్లును, ఆర్థికరంగం ఆశీర్వదించబడునట్లును ప్రార్థించుదాం.

**22** ఇండియా దేశములో దారిద్ర్యరేఖకు దిగువన జీవించే ప్రజలయొక్క జీవనాధారం హెచ్చించబడునట్లు ప్రార్థించుదాం.

**23** ఇండియ దేశములోనుంచి 60%కన్నా ఎక్కువైన యవ్వనస్థుల యొక్క రక్షణకొరకు ప్రార్థించుదాం.




**24** భవిష్యత్తు దర్శనం మరియు ఉద్దేశం లేకుండా ఉండే యవ్వనస్థులు మారుమనస్సు పొందుకొనుటకు ప్రార్థించుదాం.

**25** ఇండియా దేశములో ఉండే చిన్న పిల్లలయొక్క రక్షణకొరకును, చిన్న పిల్లల మధ్యలో ఒక ఉజ్జీవము కలుగునట్లును ప్రార్థించుదాం.

**26** ఇండియాలో గల 2717 ప్రజల విభాగములు సువార్తను ప్రకటించుటకును, వారు రక్షించబడునట్లును ప్రార్థించుదాం.

**27** ఇండియాలో గల 6.64 లక్షల గ్రామములో ఉజ్జీవముకొరకు ప్రార్థించుదాం.

**28** 553 ఆదివాసి తెగ ప్రజలు రక్షించబడునట్లు ప్రార్థించుదాం.




**29** సువార్త కొరకు వాకిలి తెరవబడుటకును, సువార్తకు వ్యతిరేకముగా లేచే శక్తులు నశించబడునట్లును ప్రార్థించుదాం.

**30** ఇండియాలో వాయు కాలుష్యం ఏర్పడకుండా దేశము కాపాడబడునట్లును, ఎక్కువ కాలుష్యం విడుదల చేసే పరిశ్రమలమీద ప్రభుత్వము తగిన చర్యలు తీసుకొనునట్లు ప్రార్థించుదాం.

**31** వాయు కాలుష్యము చేత కలిగే రోగములు మరియు ప్రాణనష్టముల నుంచి ప్రజలు కాపాడబడునట్లు ప్రార్థించుదాం.

# నేను ఒక ప్రార్థన వీరుడిని



నా ప్రియమైన తమ్ముడు, చెల్లెలు ప్రతినెల, "నేను ఒక ప్రార్థన వీరుడిని" అనే శీర్షికలో మనము పలురకాలైన ప్రార్థనలను గురించి నేర్చుకొనుచున్నాము. గడచిన నెల "ఎస్తేరు యొక్క ఉపవాస ప్రార్థన గురించి దాని ఫలితములను ఏమి" అన్నదానిని గురించి చూశాము., ఈ నెల పోరాట ప్రార్థన గురించి మనము ధ్యానించబోవుచున్నాము. పోరాట ప్రార్థన అనేది కేవలం దేవుని వద్ద ప్రార్థన విన్నపమును ఉంచేది కాదు; ఏమి విషయమో, ఆ విషయమును దేవుని వద్ద చెప్పి, ఆయన యొక్క శక్తిని నమ్మి ప్రార్థించుటే పోరాట ప్రార్థన.

## పోరాట ప్రార్థన

### యాకోబు యొక్క పోరాట ప్రార్థన:

యాకోబు యొక్క జీవితము పూర్తిగా పోరాటములు కలిగినదిగా ఉండేది. తల్లి గర్భమునందు తన సహోదరుడైన ఏశావుతో పోరాడెను. తండ్రివద్ద తన యొక్క జ్యేష్ఠపుత్రభాగము కొరకు పోరాడెను. తరువాత, తాను ప్రేమించిన అమ్మాయిని పెళ్ళిచేసుకొనుటకొరకు 14 సంవత్సరములు పోరాడెను. ఆయన యొక్క సమస్త పోరాటములకు పెద్ద పోరాటం, ఆయన దేవునితో పోరాడిన పోరాటామే!

యాకోబు మొత్తం రాత్రి ప్రార్థించుటకు ముందు అతను నీతిమంతునిగా ఉండలేదు. కాని అతని ప్రార్థనకు దేవుడు సమాధానమిచ్చెను అని ఎరిగియుండెను. ఏశా తనను చంపుటకు సిద్ధపాటును తెలియజేసినవెంటనే తన మామయైన లాబాను ఇంటికి వెళ్ళే మార్గములో పరుగెత్తి ఒక స్థలములో బసచేసెను. భూమిని ఆకాశమును కలిపే ఒక నిచ్చెన, దేవునిదూతలు పైకిక్రిందికి దిగుటకు కలలో చూసి మేల్కొనెను. ప్రభువు అతనివద్ద ఉండుటను గ్రహించాడు.

20 సంవత్సరములుగా లాబాను ఇంటిలో యాకోబు నివసించెను. లాబాను యొక్క ఇద్దరు కుమార్తెలను వివాహము చేసుకొనెను. పిల్లల ద్వారా ఆశీర్వదించబడి ఐశ్వర్యము నిండి జీవించిన చివరిలో తన ఇంటికి తిరుగుప్రయాణమైనాడు. ఇంటికి దగ్గరికి వెళ్ళే సమయములో తన సహోదరుడు ఏశావును కలుసుకొనవలెనని తలంపు కలిగినది, మిక్కిలి భయపడెను. "ఆ రాత్రి అతడు లేచి తన యిద్దరు భార్యలను తన యిద్దరు దాసీలను తన పదకొండుమంది పిల్లలను తీసికొని యబ్బోకు రేవు దాటిపోయెను" (ఆదికాండము.32:22). ఆదికాండము పుస్తకములో పొందుపరచబడియున్న పలు రేవులలో యబ్బోకు అనే రేవు కూడ ఒకటి. యాకోబుకు రేవు తీరములో యాకోబుకు దేవునితో పోరాడినదే మిక్కిలి ప్రసిద్ధిగాంచిన పోరాటముగా లేఖనములో చూచుచున్నాము.



**"యాకోబు ఒక్కడు మిగిలి పోయెను; ఒక నరుడు తెల్లవారువరకు అతనితో పెనుగులాడెను. తాను అతని గెలువకుండుట చూచి తొడగూటిమీద అతనిని కొట్టెను. అప్పుడతడు ఆయనతో పెనుగులాడుటవలన యాకోబు తొడగూడు వసిలెను"**

**(ఆదికాండము.32:24,25).**

రేవు తీరము దాటుకొని, యాకోబు ఒంటరిగా ఉన్నప్పుడు ఒక నరుడు యాకోబుతో తెల్లువారువరకు పోరాడెను. యాకోబుకు అతనితో పోరాడుతూనే

యుండెను. తెల్లవారుచున్నది నన్ను వదులుము నేను వెళ్లవలెను అని చెప్తే కూడా పట్టుకొని, మీరు నన్ను ఆశీర్వదిస్తేనే తప్ప మిమ్మల్ని పోనివ్వను (ఆది.32:26) అని చెప్పి పోరాడి అతి పెద్ద ఆశీర్వాదమును పొందుకొనెను.

యాకోబు దేవునితో పోరాడినందువలన ప్రభువు యాకోబును ఆశీర్వదించి, “అప్పుడు ఆయన–నీవు దేవునితోను మనుష్యులతోను పోరాడి గెలిచితివి గనుక ఇకమీదట నీ పేరు ఇశ్రాయేలే అనగా – దేవునితో పోరాడువాడు.గాని యాకోబు అనబడదని చెప్పెను.” (ఆదికాండము.32:26), యాకోబు తన జీవితములో ఆశీర్వాదముకొరకు ఏడ్చి ప్రార్థించి పోరాడెను. ఈ పోరాటముగ్లా ప్రార్థనను ఒకవేళ యాకోబు చేయకుండినట్లయితే ఇశ్రాయేలు అనే ఒక తెగ కలిగేందుకు అవకాశమే లేకుండా ఉండియుండవచ్చును.

యాకోబుకు రేవు తీరములో ప్రభువుతో పోరాడిన పోరాటము ఫలితముగా మోసమైనవానిగా ఉండిన అతను ప్రభువుగా మారాడు. ఆ పోరాట ప్రార్థన ఏశావుతో సమాధానమగునట్లు మార్గమును కల్పించింది. పలు సంవత్సరములు విడిపోయిన సహోదరులు ఒకటిగా చేరారు. ఇది ఎంత సంతోషమైనది!

**పోరాట ప్రార్థన చేసిన పలువురిని లేఖనములో చూదాం:**

**మోషే:** మోషే నీళ్ళు వచ్చునట్లు ప్రార్థించి, దేవుని ద్వారా నీటిని పొందుకొని, దేశమునకు ఆశీర్వాదమును పొందుకొనునట్లు చేసెను., (నిర్గమ. 17:11).

**దావీదు:** దేవుని చూసి పోరాడి ప్రార్థించి శత్రువులతో విజయమును పొందుకొనెను (కీర్తనలు 50:15).

**ప్రియమైన పిల్లలారా! మీరు రాత్రిసమయ మునందు దేవునితో పోరాడి ప్రార్థించే ప్రార్థనలు మీ యొక్క జీవితములో పెద్ద మార్పులను తీసుకొనివచ్చును. ‘నీవు నన్ను ఆశీర్వదిస్తేనే తప్ప నేను నిన్ను పోనివ్వను” అని దేవునితో ఒంటరిగా పోరాడి, యాకోబు ఆశీర్వాద మును పొందుకొనినట్లుగా మీరు కూడ మీ యొక్క ఆశీర్వాదములకొరకు దేవునితో పోరాడి ప్రార్థించి ఆయనను స్వతంత్రించుకొను. యాకోబును ఇశ్రాయేలుగా మార్చినవారు మిమ్మల్ని ఖచ్చితంగా ఆత్మీయులుగా మార్చును. మీ కార్యములు జయముగా వర్ధిల్లును...!**


యేసు విడిపించుచున్నాడు

**ప్రపంచ ఉజ్జీవ ప్రార్థన కేంద్రము!**

**చిత్తూరులో**
D.No. 2-1016, Ist Floor,
Kamlambal Street,
Readspet,
Konga Reddy Palli,
Chittoor, A.P., Pin-517001.
Ph: 94877 34603.

**హైదరాబాద్ లో**
No. 6-3-1090/C/4,
Rajbhavan Road,
Somajiguda,
Hyderabad - 500 082.
Ph: 040-4202 4222 /
81060 72222 / 73309 72020

**తిరుపతి లో**
D.No- 19/8/112/5, 3rd Floor,
Celect mobile shop building,
Opposite to 'Unlimited' showroom,
Hathiramji Colony,
Tirupathi – 517501
Ph: 94889 38305

**సికింద్రాబాదులో**
2nd Floor, Kiran Arcade,
100, S. D. Road,
Opp: Minarva Complex,
Secunderabad - 500 003,
Telangana State.
9177635305

Timing: 9:00 A.M. to 7:00 P.M.

దేశం కొరకు ప్రార్థన చేయండి,
అప్పుడు ప్రభువు మీ దుఃఖమును సంతోషముగా మార్చును.



మిమ్మును ప్రేమతో పిలుచుచున్నవారు,
**సహో. మోహన్ సి లాజరస్**

# మరలా చిగురించిన అంజూరపు చెట్టు

### మరలా చిగురించిన అంజూరపు చెట్టుకొరకు యుద్ధము చేయుచున్న దేవుడు!

ప్రియమైన మిత్రులకు యేసు క్రీస్తుయొక్క నామములో శుభాకాంక్షలు. మరలా చిగురించిన అంజూరపు చెట్టు అనే చారిత్రాత్మక శీర్షిక ద్వారా మిమ్మల్ని కలుసుకొనుటలో సంతోషము. ఈ నెల ఇశ్రాయేలు దేశము ఎదుర్కొనిన యుద్ధములను దాని యొక్క ఫలితములను మనము చూడబోవుచున్నాము. లేఖన కాలములో గల యూదులను మీరు చదివియుండెదరు లేదా సందేశములను వినియుండెదరు ధ్యానించియుండెదరు. లేఖనమునకు అతీతముగా చరిత్రలో ఇశ్రాయేలు దేశము ఎదుర్కొనిన యుద్ధములను అందులో లభించిన విజయములను గురించి ఈ నెల మనము తెలుసుకొనబోవుచున్నాము.

ప్రియమైన స్నేహితుల్లారా, అబ్రాహామును దేవుడు ఆహ్వానించిన రోజు మొదలుకొని అనేక యుద్ధములు ఇశ్రాయేలీయులు ఎదుర్కొంటూనే ఉన్నారు. అందులో విజయమును పొందుకొనిన అనేక యుద్ధములు కలదు, అదే సమయములో ఓటమిపాలైన యుద్ధములు కూడ కలదు.

" ఇశ్రాయేలు దేవుడైన యెహోవా ఇశ్రాయేలీయుల పక్షముగా యుద్ధము చేయుచుండెను గనుక ఆ సమస్త రాజుల నందరిని వారి దేశములను యెహోషువ ఒక దెబ్బతోనే పట్టుకొనెను" (యెహోషువ 10:42). ఈ వాక్యమునుంచి దేవుడైన ప్రభువు ఇశ్రాయేలీయులకొరకు యుద్ధం చేసెను అని తెలుసుకొనుట సాధ్యమవుతుంది.

**" ఆ రాత్రి స్వప్నమందు దేవుడు సిరియావాడైన లాబాను నొద్దకు వచ్చి–నీవు యాకోబుతో మంచిగాని చెడ్డగాని పలుకకుము జాగ్రత్త సుమీ అని అతనితో చెప్పెను"** (ఆదికాండము 31:24). ఆకాశమును భూమిని సృజించిన దేవుడు, ఒక తెగ ప్రజలకొరకు యుద్ధం చేయునట్లు దిగి వచ్చునంటే ఈ ప్రజలను ఎంతగా ప్రేమించుచున్నారు అనే దానిని తెలుసుకొనుటకు సాధ్యపడుచున్నది కదా? అవును, తాను ఎన్నుకొన్న ప్రజలను అందరు ముట్టకుండునట్లు యుద్ధం చేయువాడు మన దేవుడు.




1948 మే 14వ తేది ఇశ్రాయేలు దేశము ఏర్పడినది. గడచిన నెల దీనిని గురించి స్పష్టముగా తెలుసుకొన్నాము. ఇశ్రాయేలు దేశము ఏర్పడిన మరుసటి రోజే పక్క దేశాలైన ఐగుప్తు, యోర్దాను, సిరియా, లెబనోను, ఈరాక్ వంటి దేశములు ఇశ్రాయేలుకు వ్యతిరేకముగా యుద్ధం చేశారు. అరబ్బు దేశములు కలిసి ఇశ్రాయేలుకు వ్యతిరేకముగా యుద్ధం చేసినందువలన ఇది అరబు ఇశ్రాయేలు

యుద్ధము అని పిలువబడినది. ఈ యుద్ధము పాలస్తీనీయులకు ఆదరణగా ఇశ్రాయేలు మీద ఈర్ష్యతోను ఏమార్పుతోను. ఈ యుద్ధములో పక్క దేశపువారు పాలస్తీనీయులకు ఆహ్వానమునిచ్చారు మీరు బయటికి వచ్చేయండి, మేము ఇశ్రాయేలీయులను నశింపజేసి ఆ దేశమును మీకే ఇచ్చేస్తాము అని చెప్పారు అదే సమయములో ఇశ్రాయేలీయుల యొక్క మొదటి ప్రధానమంత్రిగా ఉండిన డేవిడ్ బెన్-కురియన్ ఇక్కడే ఉండండి మనము యుద్ధం చేద్దాం అని సవాలు విసిరారు. అయితే పాలస్తీనీయులు దేశమును వదిలి బయటికి వెళ్ళారు. ఎలాగైన పక్క దేశపువారు గెలిచేస్తారు అనే ధైర్యముతో వెళ్ళారు. కాని విషయము వేరే విధముగా ముగిసినది. 'ఇశ్రాయేలు దేవుడైన యెహోవా ఇశ్రాయేలు కొరకు యుద్ధము చెయ్యును', **'నీ మీదపడు నీ శత్రువులను యెహోవా నీ యెదుట హత మగునట్లు చేయును; వారొక త్రోవను నీమీదికి బయలుదేరి వచ్చి యేడు త్రోవల నీ యెదుటనుండి పారిపోవుదురు.'** (ద్వితీయోపదేశకాండము 28:7) అనే వాక్యము చొప్పున, ప్రభువు ఇశ్రాయేలీయులకొరకు యుద్ధం చేసెను. యుద్ధములో ఇశ్రాయేలీయులు జయం పొందుకొన్నారు. బయటికి వెళ్ళిన పాలస్తీనీయులు వలసదారులుగానే నేటి వరకు ఇశ్రాయేలును ఆదారముచేసుకొని ఇశ్రాయేలు ఎడారులలో జీవించుచున్నారు. ఎప్పుడైతే ఇశ్రాయేలీయులు యుద్ధమును ఎదుర్కొంటారో, అప్పుడంతా తమ సరిహద్దులను పెంచుకొన్నారు. కారణం ఇశ్రాయేలు యొక్క దేవుడైన యెహోవా ఇశ్రాయేలుకొరకు యుద్ధము చేశారు.

ఈ యుద్ధములో ఇశ్రాయేలీయుల తరపున యుద్ధము చేసినవారి సంఖ్య ప్రారంభములో సుమారు 30,000 ముగింపులో సుమారు 115000






వ్యతిరేకముగా యుద్ధముచేసిన దేశములు



యోర్దాను, 8000-12000
ఐగుప్తు, 10000-20000
లెబనోను, 1000
సిరియా, 25000-5000
ఇరాక్, 3000-15000
ఎమన్, 300
సౌది అరేబియా 800-1200



ఇదేవిధంగా ఇంకొక ముఖ్యమైన యుద్ధమును గురించి చూద్దాం. 1967వ సంవత్సరం జూన్ నెల 5వ తేది మొదలుకొని 10వ తేదివరకు ఈ తాకిడి ఇశ్రాయేలీయులకు వ్యతిరేకముగా జరిగినది. ఈ యుద్ధమును 'Six-days war' లేదా అరబు ఇశ్రాయేలు యుద్ధం అని పిలుస్తారు.

ఈ యుద్ధములో ఐగుప్తి, సిరియ, యోర్దాను ఈ మూడు దేశములును కలిసి ఇశ్రాయేలును తాకిడిచేసి వీరికి తోడుక కొన్ని అరబు దేశములు కలుసుకొన్నది, అవి ఇరాక్, సౌది అరేబియా మొరాకో, అల్జీరియా, లిబియా, కువైట్, కునిషియా, సూడాన్ మరియు పాలస్తీనా విడుదల సంస్థ. ఇవి కలిసి ఇశ్రాయేలుకు వ్యతిరేకముగా యుద్ధం చేసికూడ ఓటమిని చూశారు. కారణం ఇశ్రాయేలు యొక్క దేవుడైన యెహోవా ఇశ్రాయేలు కొరకు యుద్ధము చేశారు. ఈ యుద్ధము ముగింపులో శ్రాయేలు దేశము గాజా నేలను, చీనాయ్ ద్వీపకల్పమును ఐగుప్తు దేశము నుంచి హస్తగతం చేసుకొన్నది. తూర్పు యెరూషలేముతో సహ పడమటి దిక్కువారు వీరివద్దనుంచి హస్తగతం చేసుకొన్నది. కొలాం పర్వతములు అనే ఉత్తర సరిహద్దులో గల ముఖ్యమైన ప్రాంతమైన సిరియా దేశమువద్దనుంచి ఇశ్రాయేలు దేశం హస్తగతం చేసుకొన్నది.

ఇశ్రాయేలు

ఇశ్రాయేలు
50,000 మంది సైనికులు
214,000 అత్యవసర దళాలు
300 యుద్ధ విమానాలు
800 సైనిక వాహనాలు
మొత్తం దళాలు: 264,000
100,000 మంది సిద్ధంగా ఉన్నారు

ఈజిప్ట్: 240,000
సిరియా, జోర్డాన్, ఇరాక్: 307,000
957 యుద్ధ విమానాలు
2,504 సైనిక వాహనాలు
మొత్తం దళాలు: 547,000
240,000 మోహరించబడిన దళాలు

‘బలము చేత కాదు, శక్తి చేత కాదు, నా ఆత్మ చేతనే సాధ్యమవును’
“బలవంతులకును బలహీనులకును సహాయము చేయుట మీకు తేలికైన పని.”
ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా వాక్కు ప్రకారం వారి పక్షాన ఉన్నాడు కాబట్టి ఇశ్రాయేలీయులు గెలిచారు.

ప్రియమైన స్నేహితులారా, మీరు కూడా దేవునిచే ఎన్నుకోబడ్డారు. ప్రత్యేకంగా దేవునిచే ప్రత్యేకించబడ్డారు. ఇశ్రాయేలు కోసం పోరాడిన దేవుడు మీ కోసం కూడా పోరాడి మీ పక్షాన నిలిచి మీకు జయమును అనుగ్రహిస్తారు.

మేము ఏ దేశమునకు వ్యతిరేకముగా యుద్ధము చెయ్యము.
మా దేశమునకు వ్యతిరేకముగా మా ప్రజలను కాపాడుటకే మేము యుద్ధము చేయుచున్నాము.
- బెంజమిన్ నెతన్యాహు
(ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి)



**ఇశ్రాయేలు స్వతంత్రము పొందుకొనిన తరువాత ఎదుర్కొనిన యుద్ధములు**


*1948 arab Israel war*
*1956 suez crisis war*
*1967 six days war*
*1973 yom kippur war*
*1982 Lebanon war*
*1987- 1993 first intifada*
*2000- 2005 second intifada*
*2006 - 2007 farah hamas split*
*2023 Present Gaza war*




**తరువాత నెల యేసు విడిపించుచున్నాడు పరిచర్యకు మరల చిగురించిన అంజూరపు చెట్టుకు గల సంబంధమును గురించి తెలుసుకుందాం!**

# వార్తలు

## AI రాకతో IBM-లో 8,000 మందికి ఉద్యోగరాహిత్యం



AI టెక్నాలజీ వచ్చిన తర్వాత, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (AI) రంగం ఇటీవలి కాలంలో AI ఉద్యోగుల తొలగింపులను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా, మైక్రోసాఫ్ట్ ఇటీవల 6,700 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పుడు, సంస్థ IBM 8,000 ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించింది. ఇందులో, మానవ వనరుల విభాగంలో ఉద్యోగుల సంఖ్య ఎక్కువగా ఉంది అని చెప్పబడుచున్నది. వాటి పనులను చెయ్యుటకు ఎ.ఐ. సాంకేతికత పరిచయం చెయ్యబడిన కొద్దిరోజుల కాలములోనే ఈ ఉద్యోగ తొలగింపులు ప్రకటన జారిచేయబడియున్నది.

ఐటీ రంగానికి సంబంధించినంతవరకు, వారు వివిధ పనులను నిర్వహించడానికి AI సాంకేతికతపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. దీనివల్ల వివిధ విభాగాల్లోని ఉద్యోగులను ఒకరి తర్వాత ఒకరు తొలగిస్తున్న పరిస్థితి నెలకొంది. సమాచారాన్ని నిర్వహించడం, ఉద్యోగుల ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం మరియు అంతర్గత పత్రాలను నిర్వహించడం వంటి పనులను నిర్వహించగల సాఫ్ట్‌వేర్‌ను ఐ.బి.యం సంస్థ అభివృద్ధి చేసింది. ఈ పనులకు మానవ జోక్యం అవసరం లేదు.

పనిని మరింత సమర్థవంతంగా చేసే కొత్త ఎ.ఐ. సాంకేతికతలను చేర్చడానికి ఐ.బి.యం. తన బృందాలను ఎలా పునర్వ్యవస్థీకరిస్తుందో చెప్పడానికి ఈ తొలగింపు ప్రకటన ఒక ఉదాహరణగా మారింది. ఐ.బి.యం. తీసుకున్న ఈ చర్య, ముఖ్యంగా మానవ వనరులు వంటి రంగాలలో AI సాంకేతికత ఎలా శక్తివంతంగా మారుతుందో హైలైట్ చేస్తుంది.

దానిగురించి ప్రధాన నిర్వహణాధికారి అరవింద్ కృష్ణ మాట్లాడుతూ, "మేము కొన్ని వ్యాపార ప్రక్రియలను మెరుగుపరచాలని చూస్తున్నాము, "బృందముగా మరింత సమర్థవంతంగా పనిచేయడానికి ఎ.ఐ. మరియు ఆటోమేషన్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. ఈ మార్పులు ఉన్నప్పటికీ, మొత్తం ఉద్యోగుల సంఖ్య వాస్తవానికి పెరిగింది," అని ఆయన అన్నారు.

- హిందు తమిళ దిక్కు, జూన్ 7, 2025.

# లాటరీ అమ్మినవ్యక్తి... నేడు "కాసి ట్రావల్స్" యజమాని




బస్సు స్టాండులో లాటరిని అమ్మి, బస్సునే తన ఇంటిగా మార్చుకొని, కష్టపడి కారు కొని దాని వలన అప్పులపాలై, అనేక స్థలములో డ్రైవరుగా పని చేసి పలు కష్టములను అనుభవించి వాటిని అధిగమించి, నేడు 28 Temp Travelersకు యజమానునిగాను, అనేక మంది ఉద్యోగస్థులకు ప్రతినెల జీతానిచ్చే స్థాయికి దేవుని ద్వారా హెచ్చించబడియుండు సహోదరుడు జేసుదాస్ గారిని కలుసుకొని వారి ఎదుగుదల కొరకైన రహస్యములను అడిగి తెలుసుకొనుటకు మీరు రెడీనా?

## అన్నా... మీ గురించి చెప్పండి?

నా పేరు జేసు దాస్. తిరునల్వేలి జిల్లాలో ఒక మధ్యతరగతి కుటుంబములో జన్మించాను. నా యొక్క తల్లిదండ్రులకు మేము 12 పిల్లలు. 9 మంది మగవారు 3 ఆడపిల్లలు. మగ పిల్లలో నేనే మొదటివాడిని. మా నాన్నగారు ఒక డ్రైవరుగా పనిచేసేవారు. నేను 1984వ సంవత్సరం 8వ తరగతి చదువుచున్నప్పుడు ఇంట్లో మిక్కిలి కష్టపడ్డాను పరిస్థితుల నిమిత్తం ఇంటికి తెలియకుండా బయటి ఊరికి వెళ్ళాను. లాటరి టికెట్టు అమ్మే ఒక అంగడిలో ఉద్యోగాన్నికి వెళ్ళాను. ఒక లాటరి అంగడిలో నెలకు 50 రూపాయల జీతాన్నికి ఉద్యోగాన్నికి వెళ్ళాను. కొద్ది రోజులలోనే నాకు యజమానికి మనస్పర్థలు కలిగినందువలన, నేనే స్వంతముగా బస్సులలో లాటరి టిక్కెట్టు అమ్మేందుకు ప్రారంబించాను. బస్సులోనే పడుకునేవాడిని; అదే నాకు ఇళ్లు, అక్కడ ఉండే డ్రైవర్, కండక్టరులు నాకు



బాగ అలవాటు. నాకు పరిస్థితిని విని నా తండ్రిగారు నన్ను మరలా తీసుకొని వెళ్ళారు. కొద్ది రోజులలోనే కారు నడిపే స్థాయికి డ్రైవరుగా మారాను. పూర్వ ప్రకారము మరలా అదే ఊరికి (కడళూరు) వచ్చాను. కడళూరులో నెలకు 150 రూపాయలకు ఉద్యోగాన్నికి చేరాను. 1990 – 91వ సంవత్సరములలో Heavy Driver అయ్యాను. అనగా బస్సును నడిపేందుకు ప్రారంభించాను. నేను ఒక క్రైస్తవ యజమానుని వద్దనే ఉద్యోగాన్ని చేస్తూ వచ్చాను.



## చిన్న వయస్సులోనే కష్టాలను అనుభవించారు... సరే, బస్సు డ్రైవరు ఉద్యోగమును కొనసాగించారా?

1995వ సంవత్సరము నాకు వివాహము జరిగినది. నాకు యొక్క భార్య పేరు సుధా. వివాహము ముగిసిన కొద్ది రోజులలోనే, నా వద్ద డ్రైవింగ్ చదివిన వారు నాకు ఫోన్ చేసి "నీవు ఎందుకు బస్సు నడుపుచున్నావు; ఒక కారు కొనుక్కొని చెన్నైకి వచ్చినట్లయితే బాగా సంపాదించవచ్చును" అని చెప్పారు.



దీనిని విన్నవెంటనే నాకు సంపాదన మీద కోరిక కలిగి, వెంటనే నేను నా యొక్క భార్య నగలను అన్నిటిని తాకట్టు పెట్టి ఒక అంబసాడర్ కారును తీసుకొని చెన్నైకి వెళ్ళి మరలా బస్సునుంచి కారు నడిపాను.

## నగలను తాకట్టు పెట్టి కారు కొనుక్కొని చెన్నైకి వచ్చారు, చెన్నైలో మీ జీవితము ఎలా ఉండేది? మంచి ఆదాయం లభించిందా?

లేదు, చెన్నై జీవితం నేను తలంచినట్లుగా లేదు చాలా కష్టపడ్డాను. నెలంతటికి 4 వేలు రూపాయలు due కట్టలేకుండా. అంతేగాక ఆహారాన్నికి చాలా కష్టపడ్డాము, చాలా కష్టమైన రోజులుగా ఉండేది. అప్పుడంతా ఉద్యోగం ఉండేది కాదు చాలా కష్టం. ఒక బండికి పదిమంది డ్రైవర్లు ఉండేవారు. 5 సంవత్సరాలు క్రిస్మస్ కి క్రొత్త బట్టలే కొనలేదు. నా కుటుంబము చాలా పెద్ద కుటుంబము. కాని ఏ మంచి చెడుకి పిలవనే పిలవరు. చేతులు చాచి బిక్షమెత్తుట మాత్రమే చెయ్యలేదు. ఆ స్థాయికి చాలా కష్టపడ్డాము.

ఆ రోజులలో పది రూపాయలుంటే ఒక పూట తినొచ్చు. కాని ఆ పది రూపాయలు కూడ లేకుండా తినని రోజులు ఉంది. మంచి బట్టాలు, ఆహారమో లేకుండా 300 రూపాయలు అద్దె ఇంటిలో నివశించాము.

## చెన్నైకి పనికొరకు వెళ్ళిన మీరు ఇన్ని శ్రమలను అనుభవించియున్నారు. దాని నుంచి ఎలా బయటికి వచ్చారు అని చెప్పగలరా?

Due కట్టుటకు సాధ్యపడలేదు కష్టపడినందువలన, కారును అమ్మివేసి ఇంతకు ముందులాగున బస్సులో డ్రైవరుగా వెళ్ళి. ఒక Tourist Bus నడిపాను. మొట్టమొదటి సారిగా 2004వ సంవత్సరం 70,000 రూపాయలకు ఒక Tempo Traveller కొన్నాను. దాని తరువాత ప్రతిసంవత్సరం బండిని కొనుటకు ప్రారంభించాను. 2007వ సంవత్సరం క్రొత్త బండి ఒక కొని "కాశి ట్రావల్స్" అనే ఒక travels



ప్రారంభించుటకు దేవుడు సహాయము చేశారు. అయిదు వాహనాలు కొనేంతవరకు నేను కూడ ఒక డ్రైవరుగా బండి తోలుచుండేవాడిని. 2007వ సంవత్సరం మొదటగా దేవుడు నన్ను హెచ్చించుటకు ప్రారంభించారు. 2019 "నెల్లై కాశి ట్రావెల్స్" బాగా పలుకుబడిని సంతరించుట ప్రారంభించింది. దేవునికి బయపడి ఆయన యొక్క మార్గములో నడిచాను. ప్రభువు నన్ను హెచ్చించారు.

**ఓకే... లాటరి టిక్కెట్ అమ్ముచుండిన మిమ్మల్ని నేడు ఒక ట్రాన్స్పోర్టును స్థాపించే స్థాయికి హెచ్చించియున్నారు... ఈ హెచ్చుదలకు కారణం ఏమి?**

మొదటగా ప్రభువు ఇచ్చిన వృత్తిని ధృఢంగా పట్టుకొన్నాను. ఆ రోజుల్లో నేను ఉదయం 4 గంటలకు లేచి ప్రార్థించేవాడిని. పూర్తి మొత్తం గ్రంథాన్ని 2 సార్లు చదివి ముగించాను.

ప్రతిరోజు 20 గంటలు శ్రమిస్తాను. ఒక రోజుకు నాలుగు గంటల సేపు మాత్రమే నిద్రపోయేవాడిని. 5 బండ్లు కొనేంతవరకు నేను కూడా ఒక బండి నడుపుతూనే ఉండేవాడిని. దాని తరువాట ఎదిగేకొలది డ్రైవర్లను ఉంచి నడుపుటకు ప్రారంభించాను.

ఇప్పుడు 28 వాహనాలకు యజమానిగా ప్రభువు నన్ను మార్చియున్నారు. సంవత్సరమునకు పది బండ్లయిన క్రొత్తదిగా లభించును. ముఖ్యంగా ప్రభువు యొక్క పరిచర్యను ఆదుకొనుటకు దేవుడు సహాయము చేశారు. పరిచర్యను ఆదుకొన్నట్లయితే దేవుడు మనలని హెచ్చించును అని నాకు తెలియనేతెలియదు. అది ప్రభువు నా హృదయములో ఉంచినది. దాని ప్రకారంగా చేస్తూ వచ్చాను. నెలకు 10,000, 40,000, 50,000 రూపాయలు వరకు కానుకగా ఇస్తూ వచ్చాను. కాని మేము ఒక చిన్న బాడుగ ఇంట్లో నెలకు 500 రూపాయలు ఇస్తూ నివసిస్తుండేవారము. నాకంటు ఒక స్థలం కొనుటకు ఇష్టము లేదు, దానిని గురించి నాకు ఏటువంటి తలంపు లేదు. కాని మొట్టమొదటిసారిగా ఆలయమును నిర్మించుట కొరకు ఒక స్థలము కొని ఇచ్చాను.

తరువాత సంవత్సరమే (2013) చెన్నైలో మాకు ఒక స్వంత ఇంటిని ప్రభువు అనుగ్రహించారు. ఇప్పుడు కూడ నాకు ఇల్లు కొన్నది ఒక అర్థంకాని విషయముగా ఉన్నది. దేవుని కొరకు మనము ఒకటి చెయ్యునప్పుడు, ప్రభువు మనకు 100 విషయములను చెయ్యును. ప్రభువును వెదకవలెను. ప్రభువు కొరకు ఇవ్వవలెను. మనము కఠోరముగా శ్రమించవలెను. అప్పుడే దేవుడు మనల్ని హెచ్చించుటకు సాధ్యపడును. మనము కఠోరముగా శ్రమించేటప్పుడు ప్రభువు మన చేతుల ప్రయాసమును ఆశీర్వదించును.



**సూపర్... ప్రభువు ఇవ్వండి... కఠోరముగా శ్రమించారు ఇదే మీ యొక్క ఎదుగుదల యొక్క రహస్యం... సరే అన్నగారు... నేటి యవ్వనస్థులకు మీరు ఏమి చెప్పదలచుకున్నారు?**

మొదటగా ప్రభువును వెదకవలెను. ప్రతిరోజు ప్రార్థించవలెను. కఠోరముగా శ్రమించవలెను. కేవలం ప్రార్థిస్తే మాత్రం ఎదుగుటకు సాధ్యపడదు. ప్రభువు చూపించే మార్గములో వెళ్లవలెను. అందరు చాలా సలహాలు ఇస్తారు. వాటికంతా చెవియొగ్గకూడదు. మనకు ఈ వృత్తి మాత్రమే తెలుసును. ఇందులోనే మనము సాధించవలెను అనే దాంట్లో దృఢముగా ఉండినట్లయితే, ఎదగవచ్చును. అదే సమయమునందు పరిచర్యలను ఆదుకొని ప్రభువు యొక్క రాజ్యమును నిర్మించుటకు మనస్పూర్తిగా ఇవ్వవలెను. పరిచర్యను ప్రేమించేకొలది ప్రభువు మిమ్మల్ని ఇంకా హెచ్చించును.